***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202, Fax : 0866-2577203.

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,

తేదీ : 22 జులై, 2019.

**రాజధాని నిర్మాణానికి కేంద్రం సహాయం అందించాలి.**

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని సిపిఐ, సిపిఐ(యం) రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేస్తున్నాయి.

అమరావతి రాజధాని నిర్మాణ ప్రాజెక్టు కొరకు 2100 కోట్ల రూపాయిలు అందించే ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకు విరమించుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై అసెంబ్లీలోను, బయట వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం నిందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అమరావతికి అప్పు ప్రతిపాదనను కేంద్రం వెనక్కు తీసుకుందని అందువలనే తాము ఆ ప్రాజెక్టు నుండి తప్పుకుంటున్నట్లు ప్రపంచబ్యాంకు ప్రకటించింది.

ఏమైనా ప్రపంచబ్యాంకు ఇచ్చేది గ్రాంటు కాదు. వడ్డీతో సహా చెల్లించాల్సిన రుణం మాత్రమే.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, పాలకుల హామీల మేరకు రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. కానీ కేంద్రం తన బాధ్యతను విస్మరిస్తూ రాష్ట్రం పట్ల వివక్ష చూపుతున్నది. వివక్ష ఫలితమే 5 సంవత్సరాలలో కేవలం 1500 కోట్ల రూపాయిలు ఇచ్చి సరిపెట్టింది. ఈ బడ్జెట్‌లో అసలు రాజధాని ప్రస్తావనే లేదు. రాజధాని నిర్మాణంతోపాటు రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఒత్తిడి తేవడం కీలకం. ఇందుకు అవసరమైతే అందరినీ కలుపుకుని కృషి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు చొరవ చేయాలి.

**(కె. రామకృష్ణ)**
రాష్ట్ర కార్యదర్శి
సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి
సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ